క్లుప్తంగా

జీపీ రికార్డుల పరిశీలన



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామాన్ని మంగళవారం ఎంపీవో మలహరి సందర్శించారు. జీపీ రికార్డులను పరిశీలించారు. నర్సరీల్లో మొక్కల పెరుగుదలకు కృషి చేయాలన్నారు. పారిశుధ్యం పనులు ఎప్పటికప్పుడు జరగాలని, గ్రామంలో వందశాతం పన్నులు ఫిబ్రవరి మొదటి వారంలో వసూలు కావాలన్నారు. గ్రామ కార్యదర్శి గణేశ్ తదితరులు ఉన్నారు.

తీరిన లోవోల్టేజీ సమస్య



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని వెల్లుట్లపేటలో లోవోల్టేజీ సమస్య తీరిందని గ్రామస్తులు పేర్కొన్నారు. సర్పంచ్ చిరంజీవులు చొరవ తీసుకుని గ్రామంలో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో సమస్య తీరిందని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు గణపతి, భూమయ్య తదితరులున్నారు.

కాలభైరవుడికి సిందూర పూజలు



రామారెడ్డి (ఎల్లారెడ్డి) : మండలంలోని కాళభైరవుడి ఆలయంలో మంగళవారం మూల విరాట్ కాలభైరవుడికి జలాభిషేకం సిందూర పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. నిర్వాహకులు అన్నదానం చేశారు. ఆలయ ఈవో ప్రభుగుప్త, ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ వంశీకృష్ణ శర్మ, జూ అసిస్టెంట్ సురేందర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

శివస్వాములకు భిక్ష



కామారెడ్డి రూరల్ : పట్టణ పరిధిలోని దేవునిపల్లి శివాలయంలో శివస్వాములకు మహారాజ పోషకుడు లోకోటి బాపురావు దంపతుల ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేశారు. ఆలయంలో అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావు రావుల ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో శివభిక్ష కమిటీ అధ్యక్షుడు నిట్టు నారాయణరావు, వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, ప్రతినిధులు తదితరులున్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



బాన్సువాడ : బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి మంగళవారం ఎంపీపీ రఘు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ప్రహరీ నిర్మాణానికి రూ.15 లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సందీప్, నాయకులు శశికాంత్, అరీఫ్, మాధవ్, రవి తదితరులున్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై అవగాహన



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ అధికారులు ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై అవగాహన కల్పించినట్లు డిప్యూటీ తహసీల్దార్ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్ సిబ్బంది ఉన్నారు.

'గావ్ చలో అభియాన్'ను సక్సెస్ చేయాలి

ఎల్లారెడ్డి: గావ్ చలో అభియాన్‌ను సక్సెస్ చేయాలని బీజేపీ నాయకులు ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిలో బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు బీజేపీ నాయకులు గ్రామాల్లో బీజేపీ అమలు చేస్తున్న పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎస్ఎన్‌రెడ్డి, దేవేందర్, బాలకిషన్, సతీష్, బాలరాజు తదితరులున్నారు.



భిక్కనూరులోని రామేశ్వర్‌పల్లిలో..



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..



తాడ్వాయిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

మహాత్ముడికి ఘననివాళి..



బీర్కూర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



బాన్సువాడలో రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో..

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నియోజకవర్గాల్లోని ఆయా మండలాల్లో మంగళవారం నిర్వహించారు. అధికారులు, నాయకులు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. – సాక్షి నెట్‌వర్క్



పిట్లం తహసీల్ కార్యాలయంలో..



దోమకొండలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో..



తెయూ సౌత్ క్యాంపస్‌లో..

అభివృద్ధి చేయనందుకే ఓడించారు

బిచ్కుంద(జుక్కల్): పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేయకపోవడంతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్ సింధేను ప్రజలు ఓడించారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లికార్జునప్ప శెట్కార్ అన్నారు. మంగళవారం బిచ్కుందలో ఆయన మాట్లాడారు. ఇటీవల పిట్లంలో జరిగిన బీఆర్ఎస్ సభలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుపై విమర్శలు చేయడాన్నిఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే నాన్‌లోకల్ అంటూ ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందంటూ మాజీ ఎమ్మెల్యే తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. మరి కామారెడ్డిలో మాజీ సీఎం కేసీఆర్ పోటీ చేశారని ఆయన లోకలా.. నాన్‌లోకాలా అనేది మాజీ ఎమ్మెల్యే తేల్చి చెప్పాలన్నా రు. పదేళ్లలో నియోజకవర్గంలో ఆస్పత్రుల్లో ఒక్క వైద్యుడిని నియమించలేదన్నారు. ఆరు మండలాల బస్టాండ్లలో సౌకర్యాల్లేవన్నారు. జుక్కల్‌లో ఒక్క డబుల్‌బెడ్ రూం ఇల్లు ఇవ్వలేదన్నారు. ఐదు మండలాల్లో సెంట్రల్ లైటింగ్ పేరు చెప్పి రోడ్లు తవ్వి వదిలేశారన్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నారన్నారు. నాయకులు వెంకట్ రెడ్డి, నాగ్‌నాథ్, ప్రదీప్, నౌషా నాయక్, గంగాధర్, అస్పత్ వార అరుణ్, అనిల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన



కామారెడ్డి అర్బన్ : తెయూ సౌత్‌క్యాంపస్ సోషల్ వర్క్ మొదటి సంవత్సరం విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కామారెడ్డి పద్మపాణి స్వచ్ఛంద సంస్థ అమలు చేస్తున్న వివిధ ప్రాజెక్టుల గూర్చి తెలుసుకున్నారు. తక్కువ నీటితో తడిపొడి పద్ధతిలో సాగు చేస్తున్న వరిసాగు విధానాన్ని తెలుసుకున్న విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని పద్మపణి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి అన్నారు.కార్యక్రమంలో వర్సిటీ సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు యాలాద్రి, నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి



దోమకొండ : గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామంలో రూ.కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు దోమకొండ సర్పంచ్ నల్లపు అంజలి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జీపీలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ కానుగంటి శారద, ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శి సౌజన్య, వార్డు సభ్యులు బొమ్మెర శ్రీనివాస్, ఐరేని లత, అనుమాల లక్ష్మి, నేతలు రాజమణి, వరలక్ష్మి, చింతల జనార్థన్, ఎంపీటీసీ సభ్యులు నిమ్మ శంకర్, కడారి రమేష్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు



ఎల్లారెడ్డి: స్వాతంత్ర్య సమరయోధులకు తహసీల్దార్ సిబ్బంది మంగళవారం నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేందర్‌కుమార్, డీటీలు సంగమేశ్వర్, రాజేశ్వర్ గిర్దావార్ శ్రీనివాస్, స్టాటికల్ ఆఫీసర్ స్వాతితదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శివాజీ విగ్రహానికి స్థలాన్నివ్వండి



బాన్సువాడ : బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహా న్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని కేటాయించా లని గ్రామ యువకులు సర్పంచ్ రాములుకు వినతిపత్రం అందజేశారు. బరంగేడ్గి డాబా వద్ద ప్రభుత్వ స్థలాన్ని ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో యువకులు సతీశ్, వినోద్‌కుమార్, మల్లేశ్, నవీన్, సాయిబాబా, ప్రవీణ్, భవానీ, దత్తు తదితరులు ఉన్నారు.

పోస్టల్ పథకాలపై అవగాహన



రాజంపేట : రాజంపేట పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో మంగళవారం పోస్టల్‌కు సంబంధించిన వివిధ రకాల సేవలు, పథకాల గురించి ఏఎస్‌పీ భూమన్న ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రూ.400కే రూ. 10 లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంవో రామ్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, ఎస్పీఎం భిక్షపతి, బీపీఎంలు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిపై అవగాహన



మద్నూర్(జుక్కల్) : డోంగ్లీ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వచ్చేనెల 13వ తేదీ వరకు జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించగా వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి'పై అశ్రద్ధ వద్దు



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : సమయానుసారం ఉపాధి హామీ పనికి రావాలని ఏపీవో సుదర్శన్ కూలీలకు సూచించారు. మంగళవారం మండలంలోని బేగంపూర్ గ్రామ శివారులో ఉపాధి హామీ పనులు నిర్వహించారు. పనులను ఏపీవో సందర్శించి హాజరు పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

భిక్కనూరు : మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వీడీసీ అధ్యక్షుడు తక్కళ్ల నర్సరెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రెడ్డిగారి నరేందర్‌రెడ్డి మంగళవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

భిక్కనూరు : ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన షబ్బీర్‌ను రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేతలు పూనూరి దయాకర్‌రెడ్డి, మహ్మద్ జబ్బార్ మంగళవారం సన్మానించారు. షబ్బీర్ మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి సేవలందించిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మండలంలోని తిప్పాపూర్ సర్పంచ్ నాచారం శ్యామయ్య (స్వామి) ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్‌అలీ సర్పంచ్ శ్యామయ్యకు పార్టీ కండువ కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్‌విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి, కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా కన్వీనర్ చిట్టెడి సుధాకర్‌రెడ్డి, తిప్పాపూర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్యామయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న షబ్బీర్

సేవ చేస్తే గౌరవం దక్కుతుంది



సర్పంచ్‌లను సన్మానిస్తున్న రామేశ్వర్‌పల్లి ఎంపీటీసీ



ఎల్లారెడ్డి మండలంలో..

భిక్కనూరు : రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు చేసిన సేవలు వారు అధికారంలో లేకున్నా పదవుల్లో లేకున్నా ప్రజల్లో గౌరవం ఉంటుందని భిక్కనూరు ఎంపీపీ గాలిరెడ్డి అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్యసమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. పార్టీలు ఏవైనప్పటికీ అభివృద్ధి విషయంలో అందరూ ఒక్కటిగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తున్నందున రామేశ్వర్‌పల్లి ఎంపీటీసీ సభ్యుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి 18 జీపీల సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనంత్‌రావు, తహశీల్దార్ శివప్రసాద్, ఎంపీవో ప్రవీన్‌కుమార్, మాజీ ఎంపీపీ తోగరి సుదర్శన్‌లతో పాటు ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

సర్పంచులను సన్మానించిన ఎంపీపీ

ఎల్లారెడ్డి : సర్పంచుల పదవీ కాలం ముగియనుండడంతో ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ ఉషాగౌడ్ మంగళవారం సర్పంచులను సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మండలంలోని 31 గ్రామాల సర్పంచులను ఎంపీపీ, జెడ్పీటీసీలు శాలువా పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ, ఎంపీవో ప్రకాష్, ఎంపీటీసీలు తదితరులున్నారు.

సర్వీస్ రోడ్డును పొడిగించాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని పద్మాజివాడి చౌరస్తా వద్ద చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేసిన సర్వీస్ రోడ్డు వెడల్పును పెంచాలని కోరుతూ గ్రామస్తులు మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావ్ ఆధ్వర్యంలో ఎంపీ బీబీ పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మరో 300 మీటర్ల మేర సర్వీస్ రోడ్డును పొడగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు కుంట నర్సారెడ్డి, రామారెడ్డి ఎంపీపీ నారెడ్డి దశరత్ రెడ్డి, గాంధారి ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ రావు, బీఆర్ఎస్ గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ

కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం



నిజాంసాగర్ పీహెచ్‌సీ వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది



దుర్కి ఉర్దూ పాఠశాలలో..

నిజాంసాగర్(జుక్కల్): కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రోహిత్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కుష్టు వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేశారు. ప్రారంభ దశలో గుర్తిస్తే వ్యాధిని నిర్మూలించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్లు వెంకటనారాయణ, మధు, ఆరోగ్య కార్యకర్తలు సవిత, ఫర్హాన, సాయిలు తదితరులు ఉన్నారు.

నస్రుల్లాబాద్‌లో..

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని దుర్కిలో ఉన్న ఉర్దు మీడియం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను దూరం చేయకుండా వారిలో ఆత్మగౌరవాన్ని పెంపొందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి నారాయణ, ఏఎన్ఎం ఉమ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్లు వేయించాలి



ఎల్లారెడ్డిలో కుక్కకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యురాలు



సిద్దరామేశ్వరనగర్‌లో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పెంపుడు కుక్కల యజమానులు వాటికి యాంటీ రేబీస్ వ్యాక్సిన్‌లను వేయించాలని వెటర్నరీ ఏడీ సుభాష్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి వెటర్నరీ ఆస్పత్రిలో పెంపుడు కుక్కలకు యాంటీ రెబీస్ వ్యాక్సిన్లను వేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యురాలు అర్పన్ ఉన్నారు.

జంతు సంక్షేమ పక్షోత్సవాలను సక్సెస్ చేయాలి

భిక్కనూరు : పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మండల పశు వైద్యాధికారి దేవేందర్ కోరారు. ఆయన మంగళవారం భిక్కనూరు మండలం సిద్దరామేశ్వరనగర్ గ్రామంలో నిర్వహించిన జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. పెంపుడు కుక్కలకు, పిల్లులకు తప్పకుండా రెబీస్ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జనగామ శ్రీనివాస్, పశుసంవర్ధకశాఖ సిబ్బంది సురేష్, నాయకుడు బలరాం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : విద్యార్థులు ఇష్టపడి చదవాలని కష్టపడి కాదని ఎంఈవో వెంకటేశం అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్ శర్మ, మాణిక్యం తదితరులున్నారు.

కొనసాగుతున్న చెరుకు క్రషింగ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా కొనసాగుతుంది. సోమవారం నాటికి 2లక్షల 36వేల 5టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణు గోపాల్ రావు తెలిపారు. పర్మిట్ల ఆధారంగా చెరుకును గానుగకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.

మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారంలో ఉన్న కొచ్చెరి మైసమ్మ ఆలయంలో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. అమ్మవారికి భక్తులు అర్చనలు నిర్వహించారు. భక్తులు నైవేద్యాలను సమర్పించి,కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

పన్నులు పక్కాగా వసూలు చేయాలి



పిట్లం(జుక్కల్): మండలంలోని జీపీల్లో పన్నుల వసూళ్లలో వేగం పెంచాలని జీపీ కార్యదర్శులకు ఎంపీడీవో వేంకటేశ్వర్లు సూచించారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో కనీసం 50 మందికి ఉపాధి హామీ పని కల్పించాలన్నారు. అదే విధంగా వ్యక్తిగత మరుగు దొడ్లు లేని వారి నుంచి దరఖాస్తులు తీసుకోవాలన్నారు. ఉపాధి పనులను పరిశీలించారు. పంచాయతీ అధికారి బ్రహ్మం, ఏపీవో శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు

రాజంపేట : రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 71 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు మెడికల్ ఆఫీసర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. వీరిలో అవసరమైన మహిళలకు రక్త పరీక్షలకు సిఫారసు చేసినుట్లు ఆమె తెలిపారు.

విద్యార్థులకు గైడ్‌ల పంపిణీ

ఎల్లారెడ్డి : పట్టణంలోని జడ్పీ బాలికల పాఠశాలలోని ఉర్దూ మీడియం విద్యార్థులకు ఎంఐఎం నాయకులు రహమత్ ఖాద్రీ మంగళవారం ఆల్ ఇన్ వన్ గైడ్‌లను పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశం, ఎంఐఎం నాయకులు రజాక్ తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని బ్రాహ్మణపల్లి, చిన్న ఆరేపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఐసీడీఎస్ సూపర్‌వైజ ర్ లక్ష్మి తనిఖీ చేశారు. రిజిష్టర్లను పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, మైశకల ఉన్నారు.